ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్‌లు

విశాలాంధ్ర - చోడవరం : ఎండ వేడిమిని తట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీసులకు కొత్త ఏసీ హెల్మెట్‌లు సరఫరా చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త ఏ.సీ.హెల్మెట్లు 40-42 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతల సమయంలో కూడా తమను తాము చల్లబరుచు కోవడానికి ఉపయోగపడుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ హెల్మెట్‌లను వివిధ ప్రత్యేకతలతో తయారు చేస్తున్నారు. ఎండ వేడిమి నుంచి కళ్లు, తలను కాపాడుకునేందుకు పోలీసులకు ఈ హెల్మెట్లు దోహదపడుతాయి. ఈ హెల్మెట్ కు ఛార్జింగ్ పాయింట్ కూడా కలిగి ఉంటుంది. పూర్తి ఛార్జ్‌తో ఈ హెల్మెట్‌లు పోలీసులకు నాన్ స్టాప్ గా సుమారు ఎనిమిది గంటల వరకు చల్లగా ఉంచగలదని అధికారులు అంటున్నారు. దీంతో ఎండలో నిరంతరాయంగా పనిచేసే ట్రాఫిక్

పోలీసులకు కొంత ఉపశమనం ఇవ్వగలదని అధికారులు తెలిపారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నక్కపల్లిలో ఘన స్వాగతం

విశాలాంధ్ర - నక్కపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మండలంలోని గొడిచర్ల వద్ద బస చేసిన శనివారం ఉదయం నక్కపల్లి బస్సు యాత్రకు బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నక్కపల్లి లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పెద్ద ఎత్తున ప్రజలు ,కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మా జగనన్న వస్తున్నాడు.. అంటూ కేరింతల కొడుతూ నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున రోడ్లకు ఇరువైపులా ఐటిబి బ్యాంక్ వరకు బారులు తీరారు . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు నక్కపల్లి కి వచ్చే ముందు చిన్నదొడ్డి గళ్ళు, కాగిత, సీతంపాలెం సెంటర్ ల వద్ద రోడ్డు పక్కన ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ నక్కపల్లి కి చేరేసరికి బస్సుకి ఎదురుగా కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బస్సులో నుంచి జగన్ బయటకు వచ్చి అందరికీ నమస్కరిస్తూ నక్కపల్లి ఊరు చివర వరకు బస్సు పైనుండి బస్సు యాత్ర కొనసాగించారు .ఉత్తరాంధ్ర వైయస్సార్

కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ,జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పాయకరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ,రాజాం శాసన సభ్యులు, కంబాల జోగులు, పాయక రావుపేట శాసనసభ్యులు ప్రస్తుత, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు లు బస్సు పై ఉంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలసి ప్రజలకి నమస్కరిస్తూ ముందుకు సాగారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకవైపు కంబాల జోగులను మరోవైపు ముత్యాలనాయుడుని చూపిస్తూ ప్రజలకు సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ బస్సు పైన ముఖ్యమంత్రితో ఉన్న సమయంలో నక్కపల్లి మండలానికి సంబంధించి పలు విషయాల ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బస్సు యాత్రలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి సత్యవతి, ఎమ్మెల్సీ శాసనమండలి ,విప్ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు ,దత్తుడు బాబు రాజు తోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సురకాసుల గోవిందు, లతో పాటు పార్టీ నాయకులు పో డగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, లొడగల చంద్రరావు, బొల్లం బాబ్జి ,గొర్ల నరసింహమూర్తి, గొర్ల బాబురావు ,వీసం రాజు, వీసం శ్రీను, అల్లాడ కొండబాబు ,గొడుగులు బంగార్రాజు, పల్ల చిన్నబ్బాయి, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్, గంట తిరుపతిరావు, సురేష్ వర్మ దేవుళ్ళు, ఎరుపల్లి నగేష్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు ఈ బస్సు యాత్రలో ఉన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కసింకోట (అనకాపల్లి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు పెద్ద ఎత్తున నినాదాలుతో చంద్రబాబు నాయ కత్వం వర్ధిల్లాలి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయ కులు రుత్విక్ జనసేన పార్టీ నాయకులు కొణతాల బాలసుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు నాగ జగదీష్ మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడైన ఈ మూడు దశాబ్దాలు కాలంలో అధికారం ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమం కోసమే పాటు పడ్డారని, ఇందుకు కారణం ఆయనొక అవిశ్రాంత పోరాట యోధుడని చంద్రబాబు అధికారంలో ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉంటాయని, ప్రజల ఆస్తులకు భద్రత ఉంటుందని, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని, యువతకి ఉపాధి, ఉద్యోగ అవకాశాల వస్తాయనినాగ జగదీష్ అన్నారు. రిత్విక్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే కుల మత ప్రాంతాలకు అతీతంగా పాలన జరుగుతుందని, దేశంలోనే రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ చంద్రబాబు నవ్యాంధ్ర నవ యువకుడిని 74 సంవత్సరాల కూడా మండుటెండలో సైకో పాలనకు ముగింపు పలకాలని ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు ఎత్తించడం ప్రజలను ప్రగతి పదంలో నడిపించడం చంద్రబాబు ధ్యేయమని అన్నారు. జనసేన నాయకులు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ చంద్ర బాబులో అధ్యక్ష పట్టుదల క్రమశిక్షణ అంకితభావం నాయకత్వ లక్షణాలు వల్లనే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తున్నారని అన్నారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకుపుచ్చకాయలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఫ్రూట్స్ రొట్టి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ కాండ్రేగుల సత్యనారాయణ గుడాల సత్యనారాయణ పూడి త్రినాధ మల్లా శివన్నారాయణ ఆడారి గిరినాయుడు బత్తుల లక్ష్మి కోట్ని ఉమా శంకర్ల పద్మలత పిళ్ళా తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ కూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి

విశాలాంధ్ర - పరావాడ : జీవీఎంసీ పరిధి లంకెలపాలెం 79వ వార్డులో శనివారం మధ్యాహ్నం లిఫ్ట్ కూలిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రగాయాల పాలయ్యారు. లంకెలపాలెం ఇండ్రస్ట్రీయల్ ఏరియాలో సింగిల్ డెస్క్ క్వార్టర్స్ నిర్మాణం జరుగుతుంది. అయితే శనివారం మధ్యాహ్నం మరొక అంతస్థు నిర్మాణం కోసం లిఫ్ట్ అమర్చుతుండగా కూలి పోయింది. ఈ ప్రమాదంలో మూడంతస్థుల పైనుంచి ఇద్దరు కార్మికులు కిందపడ్డారు. వీరిని హుటాహుటిన విశాఖ కెజి ఆసుపత్రికి తరలించారు. అయితే వీరిలో తాటికొండ వెంకటరమణ(25) మృతి చెందగా, పోతిబంతి పైడిరాజు తీవ్రగాయాలతో వైద్య చికిత్స పొందుతున్నారు. లంకెలపాలెం సర్వేనెంబర్ 173లో త్రిపురనేని నవకృష్ణ చౌదరి మరొకరు సింగిల్ డెస్క్ లేబర్ క్వార్టర్స్ నిర్మాణం జివిఎంసి నుంచి ప్లాన్ అనుమతులు పొందారు. శ్లాబ్ నిర్మాణ పనులను చోడవరం మండలం వరహాపురంనకు చెందిన కాంట్రాక్టర్‌కు అప్పగించారు. శ్లాబ్ నిర్మాణ పనుల కోసం నలుగురు వ్యక్తులు శనివారం పనులు చేపట్టారు. వీరిలో ఇద్దరు ప్రమాదానికి గురయ్యారు.

రా(చ)జకీయ పార్టీల్లో బలవంతపు చేరికలు

ఓటర్లను ప్రలోభ పెడుతున్న అభ్యర్థులు.. మొద్దు నిద్ర నటిస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - చోడవరం : రానున్న సార్వత్రిక ఎన్నికలు వేళ ఎన్నికల సంఘం ఎన్ని నిభందనలు విధించినప్పటికి స్థానిక అధికార యంత్రాంగం మొద్దు నిద్ర నటిస్తుం డటంతో పలు రా(చ)జకీయ పార్టీలు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురి చేస్తూ, ప్రజల మనోభావాలపై ప్రభావితం చేస్తున్నాయని కార్మిక, కర్షక, ప్రజా మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. బూటకపు హామీలతో " చేరికలు, స్వంత గూటికి " అంటూనే వివిధ స్థాయి ప్రలోభాలతో ఓటర్లను ఒకే రోజులో పలు పార్టీలకు గెంతులు వేయిస్తున్నారన్నారు. ఉదయం చేరికలు, సాదర ఆహ్వానాలంటూ ఒక ఖండువా కప్పే నాయకుడు వుంటే, మధ్యాహ్నం మరొక ఖండువా తోను, సాయంత్రం స్వంత గూటికి అంటూ ఒకే విషయాన్ని పలు బూర్జువా, ప్యాకేజీ మీడియా లో వరుస కథనాలతో ఓటర్లతో మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలియజేసారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాల పై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్ని నిభందనలు విధించినప్పటికి స్థానిక అధికార యంత్రాంగం మొద్దు నిద్ర నటిస్తూ చూసి, చూడనట్లు నటిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేసే హేయమైన రాజకీయ పాలకులు, అందుకు సహకరిస్తున్న అధికార యంత్రాంగం పై తక్షణమే ఉన్నతాధికారులు ఈ.సీ. నిభందనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, అనుభంద కార్మిక, కర్షక, ప్రజా, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అడ్డరోడ్డులో జగన్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డు లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం అనే బస్ కార్యక్రమం పాయక రావుపేట నియోజక వర్గంలోకి అడుగు పెట్టడం జరిగింది. అందులో భాగంగా ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డులో మండల వైసీపీ ఆధ్వర్యంలో జగన్ కు స్వాగతం పలికి నినాదాలు చేశారు. మండల వైసీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదకుమారి లు జగన్ ప్రయాణిస్తున్న బస్సులోకి ఎక్కి జగన్ తో మాట్లాడడం జరిగింది. పార్టీ గెలుపుకు అందరూ కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. జగన్ పలువురు వికలాంగులతో ముచ్చటించి ఫోటోలు తీయించుకోవడం జరిగింది. కార్యకర్తలు జై జగన్ జై జై జగన్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి ఎంపీపీ కోన లోవ లక్ష్మి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలన చంద్రబాబుతోనే సాధ్యం : పైలా

విశాలాంధ్ర - చీడికాడ : మండల లోని బి.సింగవరం గ్రామంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాద రావు ఆయన సతీమణి పైలా శ్రీదేవి ప్రజాగలం కార్య క్రమం నిర్వహించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర పాలన చంద్రబాబుతో సాధ్యమవుతుందన్నారు ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎన్నికల లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరగడం శివ శరగడం రవి దాడి సోమ నాయుడు దాడి కళ్యాణం రాపేటీ తరుణ్ చెప్పా శ్రీను శరగడం సత్తిబాబు జెవి రమణ ధర్మిశెట్టి వరహాలనాయుడు తాడికొండ దేవుడునాయుడు కామిరెడ్డి ఎరుగునాయుడు దొగ్గా బలరాం తదితరులు పాల్గొన్నారు.

ధర్మశ్రీ ఎన్నికల ప్రచారంలో తోడు..నీడగా విజయమ్మ ...

విశాలాంధ్ర - చోడవరం : స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ కి మద్దతుగా వివిధ వర్గాలు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమం ఒక ఎత్తు అయితే, అతని కుటుంబ సభ్యులు భార్య బిడ్డలు చేస్తున్న ప్రచారం మ రొక ఎత్తు. విధి ధర్మాన్ని నిర్వర్తించేందుకు ధర్మన్న కు తోడు - నీడ గా భార్య విజయమ్మ, ఆయన పిల్లలు విడివిడిగా వివిధ చోట్ల నిర్వ హిస్తున్న ప్రచారాలు అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నాయి. తన భర్తను గెలిపించాలంటూ, తన తండ్రిని గెలిపించాలంటూ అభ్యర్థి స్తున్నారు. దానిలో భాగంగా శనివారం ధర్మ శ్రీ సతీమణి విజయమ్మ చోడవరం పట్టణ పరిధిలో గల కోపరేటివ్ కాలనీ బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ తన భర్తకు మరో అవకాశం ఇవ్వాలంటూ, చోడవరం అభివృద్ధికి చేయూతనివ్వలంటూ కోరుతున్నారు. దీంతో అనేకమంది మహిళలు ఆమెకు సంఘీభావం తెలుపుతూ తప్పకుండా ధర్మశ్రీ గెలుపుకు కృషి చేస్తామని భరోసా ఇస్తున్నారు.

పైలా ప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మాడుగుల : మాడుగుల మండలం వీర నారా యణంలో మాడుగుల నియోజక వర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు తరుపున ఆయన సతీమణి పైలా శ్రీదేవి, వదిన లక్ష్మి, తెలుగుదేశం మహిళా నేతలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కార్మికులతో చర్చించి పైలా ప్రసాదరావు గెలుపు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు తాజా రాజకీయ పరిణామాల గురించి ఆసక్తిగా చర్చించడంతో పాటు పైలా ప్రసాదరావు నియోజకవర్గంలో అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. తామంతా పైలాకు మద్దతుగా నిలబడి గెలిపిస్తామని హర్షధ్వానాలతో నినాదాలు చేశారు.

పెదముషిడివాడలో వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం పెద ముషిడివాడ పంచాయతీకి చెందిన వైసీపీ వార్డు మెంబర్లు, నాయకులు కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ మేరకు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు మెంబర్లు బలిరెడ్డి నూకరాజు, బలిరెడ్డి అరుణ, సేనాపతి త్రినాథ్, చెల్లూరి మాణిక్యం, మాజీ ఉపసర్పంచ్ బలిరెడ్డి అప్పారావు, మాజీ వార్డు మెంబర్ పల్లా అప్పారావుతో పాటు మరో కొంతమందికి పెందుర్తి అసెంబ్లీ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, ఎంపీటీసీ ఒమ్మి వెంకటరావు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సర్పంచ్ కన్నూరు వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, బంధం వెంకటరమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్ కాసులు, నాయకులు కరణం నర్సింగరావు, బుగిడి రామ గోవిందరావు, రావాడ దేముడు, సాలాపు గోవింద్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని బృందావనం కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాంబాబు, పల్లా విలియం కేరి, యాళ్ళ సన్నబాబు, జూ రెడ్డి ప్రసాద్, మల్లపురెడ్డి రమాకుమారి, మలిపెద్ది వెంకటరమణ, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, లెక్కల గోవింద్, దంతులూరు నాగు, చిరు కూరి పేర్రాజు, రాజాన ఆది, సూరా సుబ్రహ్మణ్యం, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, గుల్ల నాగరాజు, గంపల చినరాజు, ముంజులూరు దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, ఆచంట దొర, బి ఎస్ నారాయణ, శివలంక నాగమల్లి, కువల కుమార్, పెదిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పాయక రావుపేటలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపు కున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, దేవవరపు రాజబాబు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, లెక్కల గోవిందు, సూరా సుబ్రహ్మణ్యం, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, యాళ్ళ వరహాల బాబు, గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నాగు, భజంత్రీల శివ, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి.. గ్రామాల అభివృద్ధి చేయాలి

కాలుష్యాన్ని నియంత్రించాలి ...ముఖ్యమంత్రి జగన్‌కు వీసం నానాజీ వినతి

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలం ఎన్ నరసాపురం వద్ద ఉన్న హెట్టిరో మందులు పరిశ్రమ విషయంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ప్రాంతాన్ని కానీ ప్రాంతం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, కాలుష్యం వెదజల్లడం వల్ల అవస్థలు పడుతున్నామని సిఎస్ఆర్ కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు అంటూ శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నక్కపల్లి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఒక లేఖ ద్వారా విన్నవించుకున్నారు .బస్సు యాత్రలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్థాపించబడిన నాటి నుంచి హెట్రో కంపెనీలో స్థానికలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని , గ్రామాభివృద్ధి విషయంలో కూడా వెనుకడుగు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హెట్రో కంపెనీ యాజమాన్యం వారు గతంలో మా చుట్టు ప్రక్కల గ్రామాలకు అభివృద్ధి సహకరించనప్పటికిన్ని, ఇటీవల కాలంలో మా చుట్టు గ్రామాల అభివృద్ధికి గాని, మండల పరిధిలో ఉన్న నక్కపల్లి గ్రామానికి ఏవిధమైన సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. సదరు హెట్రో కంపెనీ వారి స్థాపించిన సందర్భంలో మా స్థానికలకు ఉద్యోగులు కలిపించడం జరుగుతుందని ,అప్పట్లో మా గ్రామాల్లో యున్న నిరుద్యోగులకు ఉద్యోగులు ఇవ్వడం జరుగుతుందని ,సదరు కంపెనీ యాజమాన్యం హామీ ఇచ్చి ఏమాత్రం నిలబెట్టుకోలేదని. సదరు కంపెనీ యాజమాన్యం వారు మా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో చదువుకున్న యువతి, యువకులు ఉద్యోగులు ఉపాధి అవకాశాలు కలిపించకుండా సుదూర ప్రాంతాల వారికి అవకాశాలు కల్పిస్తున్నారని ఇది దారుణమని చెప్పి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నానాజీ చెప్పారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు ,అల్లాడ కొండబాబు ,ఎల్లేటి సత్యనారాయణ, మామిడి వరహాలు మహేష్ ,గుద్దడి త్రిమూర్తులు,తంగిళ్ళ బుజ్జి తదితరులు ఉన్నారు.

పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీలకు 5 గురు నామినేషన్ల దాఖలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి జిల్లా లో శనివారం పార్లమెంట్ స్థానానికి ఆడారి శరశ్చంద్ర (జై భారత్ పార్టీ) నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో చోడవరం నుండి సూర్య నాగ సన్యాసి రాజు కలిదిండి (తెలుగుదేశం) నామినేషన్ దాఖలు చేయగా మాడుగులలో తాళ్ల రవి (నవ భారత్ నిర్మాణ సేవా పార్టీ), అనకాపల్లి నుండి ఆళ్ల సత్తిరాజు (ఇండిపెండెంట్) నామినేషన్లు వేయగా ఎలమంచిలి నుండి బొర్రా అమ్మాజమ్మ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), సుందరపు ఈశ్వరరావు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) తరపున అభ్యర్థులుగా నామినేశన్లు వేశారు. కాగా పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాలలో ఈరోజు ఎవరూ నామినేషన్ వేయలేదు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - మునగపాక : ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మునగపాక మండలంలోని రాజుపేట, కాకరాపల్లి, పాటిపల్లి, నారాయుడు పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలోని ప్రతి గడపకు వెళ్లి గాజు గ్లాసు కమలం పువ్వు గుర్తులను ప్రజలకు అందిస్తూ వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని వచ్చిన తర్వాత చెయ్యబోయేటటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ఈ రెండు గుర్తులపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుందరపు విజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, మొల్లేటి సరళ, సత్యనారాయణ, ఆడారి జానకి, పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు జన సైనికులు తెలుగు తమ్ముళ్లు వీర మహిళలు పాల్గొన్నారు.

15 మంది వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పెదరామభద్రపురం గ్రామానికి చెందిన 15 మంది వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా చేశారు. వీరి రాజీనామా పత్రాలను ఎంపీడీవో కే. స్వప్నకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ తరపున ప్రచారం చేసి జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి ని చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు.

మాడుగుల అభ్యర్థిగా 22న నామినేషన్ వేస్తా

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర - మాడుగల : తెలుగుదేశం పార్టీ అధిష్టానం బీఫారం ఇస్తే ఈనెల 22న మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేయడం జరుగుతుందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. శనివారం మాడుగుల మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో అయినా పరిచయ సమావేశం నిర్వహించారు. 22న నాలుగు మండలాలకు చెందిన 30 వేల మంది జనాభాతో కేజే.పురం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఘాట్ రోడ్ మీదుగా మాడుగుల చేరుకొని నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మాడుగుల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే స్థానాన్ని, కమలం గుర్తుపై ఓటు వేసి అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి రమేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీఎం రమేష్ సోదరుడు సురేష్, టిడిపి నాయకులు బత్తుల తాతయ్యబాబు, మాడుగుల ఇన్‌చార్జ్ పివిజి.కుమార్, పుప్పాల అప్పలరాజు, అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, బిజెపి నాయకుడు పుట్టా గంగయ్య, జనసేన నాయకుడు రబ్బా మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు షెడ్యూల్

జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలోని 2024-2025 విద్యా సంవత్సరానికి గాను రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం అర్హులకు టైమ్ షెడ్యూల్ విడుదల అయ్యిందని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 (12 (1) క్రింద 2024-2025 విద్యా సంవత్సరములో ఒకటవ తరగతిలో 25% క్రింద అర్హత గల విద్యార్థులకు ప్రవేశం కల్పించుటకు గాను రిజిస్టర్ చేసుకున్న 342 విద్యా సంస్థలలో 42 విద్యాసంస్థలలో '0' ఎన్ రోల్ మెంట్ కారణముగా తీసివేసామన్నారు. మిగిలిన 300 పాఠశాలలో ప్రవేశము కోరుతూ 3695 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకొనగా, 2980 మంది విద్యార్థులు ప్రవేశమునకై ఐచ్ఛికములు ఇచ్చి యున్నారన్నారు. సదరు పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లి,దండ్రులకు ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. కేటగిరీ వారిగా రిజిస్టర్ కాబడిన పాఠశాలలో లభించు సీట్ల వివరముల ప్రకటన ఈ నెల 18 న ఉంటుందన్నారు. టీసీఎస్ టైమ్ ఫైనల్ చేసిన ధరఖాస్తుల డేటా ఇ.ఎం.ఐ.ఎస్. టీం కు అదే రోజు పంపుతారని అన్నారు. ఇ.ఎం.ఐ.ఎస్టీం ఒక కిలోమీటర్ దూరంలో గల పాఠశాలకు లాటరీ రౌండ్ ఈ నెల 19 నుంచి 23 వరకు విడుదల చేస్తారని అన్నారు. మొదటి రౌండ్ లాటరీ రిజల్ట్ అదేరోజు డిక్లేర్ చేస్తారని, మొదటి రౌండ్ ప్రవేశములు సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఈ నెల 24 నుంచి 29 వరకు తనిఖీ చేసి నిర్ధారించ వలసి ఉంటుందన్నారు. ఈ నెల 30వా తేదిలోగా ప్రవేశములకు ఫిర్యాదులు ఏమైనా మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారి వారికి సమర్పించుటకు గడువు ఉంటుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంఈఓ ద్వారా డిఈఓ ఆఫీసుకు మే 1 వ తేదీలోగా సమర్పించ వలసిన గడువు ఉంటుందని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు ఎస్పీడి కు ఫిర్యాదులు మే రెండవ తేదీలోగా సమర్పించుటకు గడువు ఉందన్నారు. అలాగే స్టేట్ ఆఫీసు వారు పిర్యాదులను మే 3 వా తేదీలోగా పరిష్కరించ వలసి ఉందన్నారు. టీసీఎస్ టీం వారు అప్ డేట్ చేసిన ధరఖాస్తులు ఈఎంఐఎస్ టీముకు అదే రోజు పంపవలసి ఉంటుందని అన్నారు. ఈఎంఐఎస్ టీం వారు రౌండ్ టు లాటరీ ద్వారా రౌండ్ -1 లో మిగిలిన సీట్లకు 3 కెఎం పరిధిలోని వారికి మే నేల 6 నుంచి 8 తేదీలోగా విడుదల చేయనున్నారని అన్నారు. అదేరోజు రెండవ రౌండ్ లాటరీ నిర్ధారించున్నారని అన్నారు. రెండవ రౌండ్ ప్రవేశముల సర్టిఫికెట్స్ తనిఖీ చేసి మే 9 నుంచి 15 వ తేదీలోగా నిర్ధారించుటకు గడువు ఉందన్నారు. అలాగే 16 లాగా రెండవ రౌండ్ పై ఎంఈఓ కు ఫిర్యాదులు చేయుటకు గడువు ఉందన్నారు. డిఈఓ కు ఎంఈఓ ద్వారా 17 లోగా ఫిర్యాదు చేయుటకు గడువు ఉందన్నారు. స్టేట్ ఆఫీసు కు డిఈఓ లు మే 18 లోగా ఫిర్యాదు చేయుటకు గడువు ఉందన్నారు. స్టేట్ ఆఫీసు వారిచే ఫిర్యాదు పరిష్కరించుటకు 20వా తేది వరకు, టీసీఎస్ టీం అప్ డేటెడ్ ధరఖాస్తుల డేటా ఈఎంఐఎస్ టీంకు మే 21 లోగా పంపుతుందని తెలియజేసారు. మూడవ రౌండ్ లాటరీ మే నెల 22 వా తేదిన ఉంటుందని, మూడవ రౌండ్ లాటరీ రిజల్ట్ డిక్లరేషన్ 22 వా తేదిన, సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరము ప్రవేశములను మీ 23వ తేదిన నిర్ధారించుతారని అన్నారు. కావున పాఠశాలల యాజమాన్యాలు, ధరఖాస్తు చేసిన తల్లి దండ్రులు పైన తెలిపిన షెడ్యూలు ప్రకారము 12 (1) %జ% ప్రకారము ప్రవేశములకై తగు జాగ్రత్తలు తీసుకొన వలసినదిగా అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ ఈ సందర్భంగా కోరారు